# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు * సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్ * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd No. H. NL.18
సంపుటి: 61 సంచిక: 2
12.1.1990
నెల్లూరు
శుక్రవారం
10 పేజీలు రూ 1.50


# చెన్నారెడ్డిలో చెప్పలేని వింత మార్పు!

ముఖ్యమంత్రిగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డిని పూర్వం ఎరిగినవారికి, ఇప్పటి ఆయన తీరుతెన్నులు చాలా కొత్తగా, వింతగా కన్పడుతున్నవి. చెన్నారెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని తెలియగానే రాష్ట్ర ప్రజలందరిలోనూ తటాలున కల్గిన అభిప్రాయం. మరొకసారి 1979 నాటి పరిస్థితి అంతా తిరిగి పునరావృతమౌతాయనేది! అప్పటి ఆయన రెండున్నరేళ్ల పరిపాలనను

- సి ఎల్ పి సమావేశంలో వై ఎస్ దాడిచేసినా కోపం రాలేదు!
- విజయవాడ సిటీబస్‌ల జాతీయకరణ
- అసెంబ్లీలో అద్భుతమైన ప్రసంగం!

దగ్గరగా వుండి చూసినవారికి ఈ విష యంలో మరింత నిశ్చితమైన అభిప్రాయాలే వుండినాయి.

కాని ఈ ఒకటిన్నరనెల కాలంలో చెన్నారెడ్డిగారు తన పాతకీర్తిని తుడిచి పెట్టుకోవడానికి కాబోలు, చాలా కొత్త తీరులో ప్రవర్తిస్తున్నారు. దశాబ్దపు కాలపు అజ్ఞాతవాసం ఆయనలో పరిపూర్ణమైన రాజకీయ పరిణతి తెచ్చినట్లుంది. తన రాజకీయ జీవితంలో ఇది చివరి పదవీ భోగం అనే సంగతి చెన్నారెడ్డిగారికి స్పష్టంగా తెలుసు. వంతెనెక్కి పుట్టిన జీవితంలో ఆయన అన్ని భోగాలూ అనుభవించారు; అన్నిరకాల పదవులూ చూశారు; కుటుంబపరంగా కూడా తరతరాలు తినదారు తనకు తల్పుకునే స్తోమత ఆర్జించిపెట్టారు. అందువల్ల ఈ చివరి అవకాశంతో శాశ్వతకాలం సంపాదించలేకపోయిన మంచి పేరును తెచ్చుకోవాలనే తాపత్రయం ఆయనలో కొట్టొచ్చినట్లు కన్పడుతున్నది.

విజయవాడ సిటీబస్సుల జాతీయకరణ, ఆయనలో వచ్చిన మార్పుకు ఒక నిదర్శనంగా భావించవచ్చు. చెన్నారెడ్డిగారిని మంచిచేసుకుంటే వన్‌వే ట్రాఫిక్ రూలును సైతం సి ఎం స్థాయిలో మార్పించుకోవచ్చనే అభిప్రాయంతో వుండిన వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలకు ఇదొక షాక్ ట్రీట్‌మెంట్; మాగంటి రవీంద్రనాధ్ చౌదరి నేతృత్వంలో పెద్దపెద్ద సూట్‌కేసులు హైదరాబాదుకు తరలించినా జాతీయకరణకు బ్రేకులు పడలేదు. అవినీతికి యముండవని సంజాయిషీలు ఎన్ టి రామారావు ఏడేళ్లలో తీసుకోలేకపోయిన నిర్ణయాన్ని చెన్నారెడ్డిగారు ఏడంటే ఏడు రోజులలో తీసుకున్నారు. ఇందులో ముద్రగడ పద్మనాభం పలుకుబడి బాగా పనిచేసింది.

తనకు చెడ్డపేరువచ్చే ప్రమాదముందనే భయంతో చెన్నారెడ్డి తనకు సన్నిహితులైన మాదాసు గంగాధరం, పురుషోత్తంరెడ్డి వంటివారిని దూరంగా పెట్టాడు. పిసిసి అధ్యక్షుడుగావున్న సమయంలో పీడ అనుసరు అంతరంగిక సలహాదారుడుగా వ్యవహరించేవాడు.

రాజకీయంగా చెన్నారెడ్డి ప్రతిభను పరిపూర్ణంగా చాటిన సంఘటన - అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చకు సమాధానంగా ఆయనచేసిన సుదీర్ఘోపన్యాసం. ఒకటిన్నర గంటకుపైగా ఆయన స్క్రిప్టు చూసుకోకుండా అనర్గళోపన్యాసం చేశారు. ప్రతిపక్షనాయకులు నోరు తెరుచుకొని నిస్సహాయంగా కూర్చోవలసిన పరిస్థితిని కల్పించారు. ఎన్. టి. రామారావుకూడా చెన్నారెడ్డి మాట్లాడిన ఒక్కొక్క మాటకు బదులుచెప్పలేక తలదించుకొని కూర్చోవలసివచ్చింది. చెన్నారెడ్డి ప్రత్యర్థులుకూడా ఈ ప్రసంగానికి ముగ్ధులైనారనడం నిజం.

అయితే, అసెంబ్లీలో ప్రతిపక్షాలను ఎంత సమర్థంగా ఎదుర్కొన్నాడో, స్వంత పార్టీ శాసనసభ్యుల సమావేశంలో అంత నిస్సహాయంగా దాడికి గురైనాడు చెన్నారెడ్డి. డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి ఈ సమావేశంలో చాలా తీవ్రమైన ఎదురుదాడి చేశాడు. శాసనమండలి పునరుద్ధరణ విషయంలో ఆయన నిర్మొగమాటంగా, నిర్భయంగా మాట్లాడాడు. "ఎన్. టి. రామారావుపై మనమనుకునే దాడు; ఎన్ టి ఆర్ చేసిన మంచిపనులను తిరగదోడడానికి ప్రయత్నిస్తే కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులుండవు. మ్యానిఫెస్టోను

★ హైదరాబాదు వార్తా కథనం ★

టారటీ వ్యతిరేకత రాష్ట్రంలో లేదు; ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే అది పీసీసీ వసతా అర్థంపెట్టి కౌన్సిల్‌ను పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నారు. కాని అది నామి

—కొరవ 6 వ పేజీలో

## థర్మల్ స్టేషన్‌కు కృష్ణపట్నమే తగిన స్థలం!

సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి కృష్ణపట్నం అన్నివిధాలా అనుకూలమైన స్థలమని కేంద్ర విద్యుత్‌శాఖ నిపుణులు అభిప్రాయపడ్డారు. సెంట్రల్ ఎలక్ట్రికల్ అథారిటీ డైరక్టర్ శ్రీ జైన్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ నిపుణుడు శ్రీ మిట్టల్ 6 తేదీ నెల్లూరు వచ్చి కృష్ణపట్నం సందర్శించి వెళ్ళారు.

### నెల్లూరు వచ్చిన కేంద్ర నిపుణుల అభిప్రాయం

థర్మల్ స్టేషన్ నిర్మాణానికి విశాఖపట్టణం, కృష్ణపట్నాలు రెండూ పరిశీలనలో వున్నాయి. ఒరిస్సాలోని గనుల నుంచి బొగ్గును సముద్రంద్వారా రవాణా చేసి విద్యుదుత్పత్తి చేయాలన్నది లక్ష్యం. నెల్లూరు విద్యుత్‌శాఖ అధికారులు కేంద్ర నిపుణులకు కృష్ణపట్నం సమీపంలోని పైనాపురం గ్రామం చూపించారు. ఆ స్థలం సందర్శించిన తర్వాత కేంద్రనిపుణులిద్దరూ విశాఖపట్నం కంటే, కృష్ణపట్నమే థర్మల్ స్టేషన్ నిర్మాణానికి అనువైన


We reach your important business

**Documents and Samples**

TO

**U. S. A., U. K., Canada, Middle-East, and Far-East.**

Contact :

**Trade-wings Couriers**

Division of Trade-Wings Ltd.

**HOTEL AJANTA**

TRUNK ROAD, NELLORE-524 001

Tel : 5925 & 6350



బెంగళూరులో పేరు గాంచిన RR ఆంధ్ర భోజనము ఇప్పుడు బొంబాయిలో!!

WOW JUST - TERRIFIC



Say 'wow' just terrific for a different kind of mouth watering cuisine. Its rare tradition of **rich spicy biriyanis, Chilly chicken, Chicken sixer, Chicken gongura** and other Andhra cuisine and fast attentive service has made RR Plantain Leaf a household name in Bangalore and Mysore. Discover RR Plantain Leaf and give yourself a treat.

RR PLANTAIN LEAF

NAVJIVAN SOCEITY, LAMINGTON ROAD, BOMBAY - 400 008. ✆ 376738, 391065

# పినాకి తీరం

## అసెంబ్లీకి [illegible] జనం

[illegible]

[illegible] హైదరాబాదుకు [illegible] మంత్రులు [illegible] కార్యకర్తలు [illegible] హైదరాబాదులో [illegible]

[illegible]

## యూత్ కు తగునా?

[illegible]

## నమ్మకం కల్గించుకునేదెప్పుడు?

మునిసిపల్ రాజకీయాలు [illegible]

[illegible] ఆయా [illegible] కుటుంబానికి అపూర్వమైన కీర్తి ప్రతిష్ఠలు [illegible] ఏమి మిగిలింది?

దాదాపు పదిహేను సంవత్సరాల [illegible] యవ్వనదశ దాటుతున్నది. అయినా [illegible] స్వచ్ఛమైన, నిర్దిష్టమైన [illegible] రాజకీయమార్గాన్ని ఎన్నుకొని వ్యవహరించడం [illegible] శ్రేయోదృష్టితో [illegible] రాజకీయాల్లో అటువంటి నమ్మకాన్ని కల్గించు కునేదెప్పుడు? దానికి ఈ సమయం అను వైనది కాదా? [illegible] ఆలోచించు!

సింహపురి

(4వ పేజీ తరువాత)

[illegible]

సాధ్యపడొతుంది. [illegible] తెర్చుకునేవారు బి. ఎ., బి. కాం. లు చదవడానికి కూడా వసతిలేకుండాపోయే పరిస్థితి ఏర్పడడం అన్యాయం.

ఎన్నికల పుణ్యమా అని రాజకీయ వాదులలో, [illegible] నెల్లూరులో [illegible] కాలేజి స్థాపించాలనే పట్టుదల ఏర్పడింది. అది దీర్ఘకాలిక లక్ష్యం. వెంటనే అనుమతి మంజూరైనా, కాలేజి తెరిచేందుకు రెండు, మూడేళ్ళు పడుతుంది. ఈలోగా ఈ విద్యా [illegible] పూనుకుని నెల్లూరులో [illegible] రెండు డిగ్రీ కాలేజీలు ప్రారంభింపచేట్లు చూడగల్గితే బాగుంటుంది.

[illegible]

★

## రిజర్వేషన్లు

(2వ పేజీ తరువాత)

[illegible]

★